స్వేచ్ఛాయుత మార్కెట్ వ్యవస్థ.. భారత్‌లో పరిణామాలు

ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సంక్షోభ నేపథ్యంలో తలెత్తిన పరిణామాల దృష్ట్యా... స్వేచ్ఛాయుత మార్కెట్ వ్యవస్థ, ప్రపంచ సమైక్యత (global integration) వంటి అంశాలు వివాదానికి కేంద్ర బిందువుగా మారుతున్నాయి. అంతే కాకుండా ఆర్థిక సంక్షోభ ప్రభావంతో భారత ఆర్థికవృద్ధి కూడా మందగించింది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో.. ఇప్పటివరకు రక్షిత విధానానికి స్వస్తి చెప్పడం ద్వారా స్వేచ్ఛాయుత మార్కెట్ వ్యవస్థను బలపరచిన ఆర్థికవేత్తల్లో కొత్త ఆలోచనలు (Second Thoughts) మొదలయ్యాయి. దశాబ్దకాలంగా భారత్ అమలు చేసిన స్వేచ్ఛాయుత విధానాలు ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులకు దోహదపడ్డాయని భావించలేము. ప్రపంచ పోటీని ఎదుర్కొనే విధంగా దేశంలో అవస్థాపనా సౌకర్యాలు మెరుగుపడలేదు. తూర్పు ఆసియా దేశాల విజయగాథలను పరిశీలించినపుడు.. మన దేశంలో విద్య, అవస్థాపనా సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఆర్థికవృద్ధి వ్యూహంలో భాగంగా.. భారత్ 1960లకు ముందు కాలంలో రక్షిత విధానాన్ని అవలంబించింది. స్వయం సమృద్ధి గల ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని రూపొందించాలని ప్రభుత్వం భావించింది. పారిశ్రామికాభివృద్ధి వ్యూహంలో 'బిగ్‌పుష్ సిద్ధాంతం','మహలనోబిస్' నమూనాలు కీలకపాత్ర పోషించాయి. అయితే సాంఘిక వ్యయం పెరగడం, వనరుల వృథా కావడంతోపాటు డిమాండ్‌లో తగ్గుదల సంభవించే అవకాశం ఉండడంతో ఈ నమూనాలు విమర్శలకు గురయ్యాయి.1980లలో భారత్ తన అభివృద్ధి వ్యూహాన్ని మార్చింది. ఎగుమతి ఆధారిత అభి వృద్ధి(Export Led Growth)వైపు దృష్టి సారించింది. ఈ సరళీకరణ ప్రక్రియతో ద్రవ్యలోటు, వ్యాపార చెల్లింపుల శేషంలో లోటు పెరిగింది. 1990లో గల్ఫ్ యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగాయి. తద్వారా మధ్య తూర్పు ప్రాంతాల నుంచి భారత శ్రామికులు పంపే నిధులు (rem ittances) తగ్గాయి. దీంతో దేశంలో విదేశీ మారక ద్రవ్య సంక్షోభం ఏర్పడింది. ఈ నేపథ్యంలో 1991లో భారత్... అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సహకారాన్ని కోరింది. ఈ క్రమంలో ఐఎంఎఫ్ దేశంలో అమలు చేయాల్సిన నిర్మాణాత్మక సంస్కరణలు, సరళీకరణ ప్రక్రియను సూచించింది. తర్వాత కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన



మార్పులు చోటు చేసుకున్నాయి. అన్ని రంగాల్లో విదేశీ పెట్టుబడులను అనుమతించారు. మూలధన, మాధ్యమిక వస్తువుల దిగుమతులపై ఉన్న ఆంక్షలు తొలగించారు. దిగుమతి సుంకాల తగ్గింపు వంటి చర్యలు తీసుకు న్నారు.

బలహీన స్వదేశీ పరిస్థితుల్లో స్వేచ్ఛాయుత వ్యవస్థ: (Open Economy in Poor Domestic Conditions)

ఆర్థికవృద్ధి వ్యూహంలో భాగంగా.. భారత్ 1991 తర్వాత ఎగుమతుల రంగానికి ప్రాధాన్యమిచ్చింది. సంస్కరణల యుగంలో స్థూలదేశీయోత్పత్తి, తలసరి స్థూల దేశీయోత్పత్తి, ఆర్థికవృద్ధి రేటు, దిగుమతులు, ఎగుమతులు, పెట్టుబడుల్లో పెరుగుదల ధోరణి కనిపించింది. 1980 ల మధ్య కాలం నుంచి ఎగుమతులు పెరగడం ప్రారంభమయ్యా యి. అయితే.. అభివృద్ధి చెందుతున్న భారత్ వజ్రాలు, ఆ భరణాలు, ఫార్మాస్యుటికల్స్, రసాయనాలు, ఇంజనీరింగ్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన యంత్రాలు, యంత్రపరికరాలను దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. దిగుమతుల విలువ, ఎగుమతుల విలువ కంటే ఎక్కువవ డంతో వాణిజ్యలోటు పెరిగింది. ముఖ్యంగా 2004 తర్వాత వాణిజ్యలోటులో పెరుగుదల ధోరణి ఎక్కువగా ఉంది. సేవల ఎగుమతుల ద్వారా లభించిన రాబడి, విదేశీ పెట్టుబడి ప్రవాహం చెల్లింపుల శేషం ఖాతాను నిర్వహించడానికి దోహదం చేసింది. స్వేచ్ఛాయుత మార్కెట్ వ్యవస్థ అయిన భారత్‌లో ఒక వైపు వాణిజ్య లోటు పెరిగినా.. మరోవైపు విదేశీ పెట్టుబడుల ప్రవాహం అధికమవడం మార్కెట్ వ్యవస్థలో లాభించిన పరిణామంగా భావించవచ్చు.

దేశంలోకి వచ్చిన పెట్టుబడులను పరిశీలించినపుడు.. స్వదేశీ పెట్టుబడుల కంటే విదేశీ పెట్టుబడులు తక్కువగా ఉండటం గమనార్హం. స్థూలదేశీయోత్పత్తిలో పెట్టుబడుల వాటాను పరిశీలించినపుడు..1991 తర్వాత విదేశీ పెట్టుబడుల వాటాలో పెరుగుదలను, స్వదేశీ పెట్టుబడుల్లో తగ్గుదలను గమనించవచ్చు. విదేశీ పెట్టుబడుల ద్వారా దేశం కొంతమేర లబ్ధి పొందినప్పటికీ ఈ పెట్టుబడి స్వదేశీ పెట్టుబడికి ప్రత్యామ్నాయంగానే కనిపిస్తూ పరస్ప రపూరకంగా ఉపకరించలేదు. ఈ ప్రక్రియను క్రౌడింగ్ అవుట్ ఎఫెక్ట్ (Crowdingout Effect) అంటారు. మూలధన కొరత ఉన్న మన దేశంలో విదేశీ పెట్టుబడుల

పట్టిక: స్థూల దేశీయోత్పత్తిలో సగటు వార్షిక వృద్ధి

దేశం	జీడీపీలో సగటు వార్షిక వృద్ధి		తలసరి జీఎన్‌పీ (PPP)	ర్యాంక్
	1990-2000	2000-2004	2004	2004
1. అల్పాదాయ దేశాలు	4.7	5.5	2258	-
2. మధ్య ఆదాయ దేశాలు	3.8	4.7	6644	-
3. హెచ్చు ఆదాయ దేశాలు	2.7	2.0	31009	-
4. చైనా	10.6	9.4	5890	108
5. వియత్నాం	7.0	7.2	2700	149
6. ఐర్లాండ్	7.5	5.1	32930	8
7. ఇండియా	6.0	6.2	3120	144
8. అమెరికా	3.5	2.5	39820	3
9. బ్రిటన్	2.7	2.3	31430	14
10. జపాన్	1.3	0.9	29810	18
11. ఫ్రాన్స్	2	1.5	29460	20

ఆధారం: ప్రపంచ అభివృద్ధి సూచికలు 2006, ప్రపంచ బ్యాంక్

పరిమా ణంతో పోల్చినపుడు ఆయా పెట్టుబడుల్లో నాణ్యత తక్కువ. విదేశీ పెట్టుబడులు తమ స్వదేశీ మార్కెట్‌కు అవసరమైన ఉత్పత్తుల ను తయారుచేస్తూ మన స్వదేశీ పరిశ్రమలు కుంటుపడటానికి కారణ మయ్యాయి. రిటైల్ రంగాన్ని దీనికి ఉదాహరణంగా పేర్కొనవచ్చు.

సాంకేతిక పరిజ్ఞానం రూపంలో లేదా కొత్త సంస్థను ఏర్పాటు చేయడానికి అవసరమైనప్పుడు ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలో విదేశీ పెట్టుబడులు రావాలి. అప్పుడు మాత్రమే శ్రామిక శక్తి అధికంగా లభ్య మయ్యే మన దేశంలో ఉపాధి అవకాశాలు పెరిగి అవి ధనాత్మక ప్రభా వాన్ని చూపుతాయి. విదేశీ పెట్టుబడులు పోర్ట్‌ఫోలియో (portfolio) రూపంలో ఉన్నపుడు (ముఖ్యంగా షేర్ మార్కెట్‌ల్లో) ఎటువంటి మౌలిక మార్పులు (fundamental changes)సాధ్యం కావు. గత కొన్నేళ్లుగా విదేశీ సంస్థాగత పెట్టుబడులు ఎక్కువగా ప్రవేశించ డంతో దేశ ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులు కలిగిన వ్యవస్థగా కనిపించ డానికి కారణమైంది. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సంక్షోభ నేపథ్యంలో విదేశీ ద్రవ్యం ఎక్కువగా విత్‌డ్రా(withdraw) చేసుకున్నప్పుడు ఆ ర్థిక వ్యవస్థలో సంక్షోభ పరిస్థితులు ఏర్పడతాయి. స్వేచ్ఛాయుత మార్కెట్ వ్యవస్థకు ఈ స్థితి అవరోధాలను కలిపి స్తుంది.

దేశంలోకి ప్రవేశించిన విదేశీ పెట్టుబడులను పరిశీలించినపుడు వివిధ రంగాల మధ్య ఆయా పెట్టుబడుల లభ్యతలో అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.సరళీకరణ విధానాలు ప్రవేశపెట్టిన తర్వాత ప్రాథమిక రంగంలో ఏర్పడిన తగ్గుదల ధోరణికిఅడ్డుకట్ట వేయడానికి విదేశీ పెట్టుబడులు ఏ విధంగానూ ఉపకరించలేదు. 1991 తర్వాత ఆర్థిక సంస్కరణల యుగంలో తయారీ రంగం తాత్కాలిక వృద్ధిని నమోదు చేసుకుంది. ఈ రంగంలో విదేశీ పెట్టుబడులు పెరిగినప్పటికీ 1995 తర్వాత కూడా పరిస్థితుల్లో పెద్దగా మార్పు లేదు. విదేశీ పెట్టుబ డుల ప్రవాహం ఎక్కువగా తృతీయ రంగం లేదా సేవా రంగంలోనే కేంద్రీకృతమైంది. సేవా రంగంలో కూడా కొన్ని సర్వీసులకు మాత్ర మే విదేశీ పెట్టుబడులు పరిమితమయ్యాయి. అయితే గత కొన్ని దశా బ్దాలుగా సేవా రంగంలో విదేశీ పెట్టుబడులు పెరుగుతుండటమే ఆ రంగంలో వృద్ధికి కారణమని చెప్ప వచ్చు.

దేశంలో పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతావరణాన్ని కల్పించలేకపోవడమే విదేశీ పెట్టుబడులు రాకపోవడానికి కారణమని కొంత మంది ఆర్థికవేత్తల అభిప్రా యం. అవస్థాపనా సౌకర్యాల కొరత వల్ల కూడా విదేశీ పెట్టుబడులు తగ్గాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో అధికవృద్ధి సాధ నకు ముఖ్య మౌలిక సౌకర్యాలైన విద్యుచ్ఛక్తి, టెలిక మ్యూనికేషన్స్, ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్, రోడ్డు, రైల్వే కనెక్టివిటీ, నౌకాశ్రయాల లభ్యత అవసరం. గత రెండు దశాబ్దాల ఆర్థిక సరళీకరణ నేపథ్యంలో చైనా, వియత్నాం, మలేషి యాలతో పోల్చినపుడు మౌలిక సౌకర్యాల విషయంలో మన దేశం ఎంతో వెనుకబడి ఉంది.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకో వడంలోను దేశం వెనుకబడి ఉంది. విదేశీ పెట్టుబ డుల పరిమాణం వాటిని వినియోగించుకోగలిగే సామర్థ్యం, ఎగుమతి రంగానికి ఆయా దేశాలు ఇస్తున్న ప్రాధాన్యత, స్థానిక నైపుణ్యాల (local skills)పై ఆధారపడి ఉంటుంది. సంస్కరణల యుగంలో నూ విద్యా వ్యవస్థలో మెరుగుపడలేదు. ప్రాథమిక పాఠశాలలు ఎక్కు వగా ఉన్నా.. అవసరమైన మేరకు ఉన్నత విద్యా సంస్థలను ఏర్పాటు చేయలేదు. ప్రస్తుత విద్యా వ్యవస్థ విద్యావంతులైన నైపుణ్యం గల పనివారి (Educated skilled labour)ని తయారుచేయడంలో విఫలమైంది. సంస్కరణల యుగంలో ఉపాధి అవకాశాలు కూడా పెరగలేదు. ఈ యుగంలో ఉపాధి ఎక్కువగా ఎల క్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరికరాల రంగంలో కేంద్రీకృతం కావడానికి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కారణమైంది. విద్య, ఉపాధి తోపాటు ప్రస్తుత మార్కెట్ వ్యవస్థలో పరిశీలించాల్సిన మరో సాంఘిక-ఆర్థిక అంశం అసమానతలు. సరళీకరణ విధానాల నేపథ్యంలో అసమానతలు ఇంకా పెరిగాయని వివిధ ఆర్థికవేత్తల అభిప్రాయం. అసమానతలు పెరగడానికి శ్రమ సాంద్రత పరిశ్రమల్లో ప్రగతి తగ్గడం, మూలధన సాంద్రత రంగాలు పురోగమించడం కారణాలయ్యాయి. ఆర్థిక సరళీకరణ వల్ల ఆర్థిక వృద్ధి రేటు పెరిగినప్పటికీ పేదరిక స్థాయిలో తగ్గుదల నమోదుకాలేదు. కానీ కొంత మేరకు పట్టణ పేదరికం తగ్గింది.

తూర్పు ఆసియా దేశాలు:

ఆర్థిక సరళీకరణ వల్ల చేకూరే ప్రయోజనాలు పొందడంలో భారత్ విఫ లమైంది. తూర్పు ఆసియా దేశాలు 'ఎగుమతుల ఆధారిత వృద్ధి' నమూనాను విజయవంతంగా అమలు చేయడంలో సఫలీకృతమ య్యాయి. విదేశీ పెట్టుబడులతో పాటు స్వదేశీ పెట్టుబడులను వివిధ మార్గాల ద్వారా పెంపొందించుకోగలిగాయి. ఈ దేశాలు అవలంబిం చిన స్వేచ్ఛా మార్కెట్ విధానాల కారణంగా లాభాలు పెరిగాయి. దాంతో పెట్టుబడులను ప్రోత్సహించారు. పెరిగిన లాభాలు అధిక పొదుపునకు దారి తీశాయి. ఈ పొదుపు పెట్టుబడులుగా మారి ఆయా దేశాల్లో అధిక వృద్ధికి తోడ్పడింది. ఆయా ప్రభుత్వాలు అవలంబించిన పన్ను విధానాలు స్నేహపూర్వక పెట్టుబడుల వాతావరణానికి దారి తీశాయి. ద్రవ్య, ఆర్థిక విధానాలు కార్పొరేట్ లాభాల పెరుగుదలకు

దారితీసి తద్వారా పెట్టుబడులు పెరిగాయి.

దక్షిణ కొరియా తన 5వ పంచవర్ష ప్రణాళికలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకొన్న ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు ప్రాధాన్యమిచ్చింది. మలేషియా శ్రమ సాంద్రత ఉత్పత్తుల ఎ గుమతుల నుంచి మూలధన సాంద్రత ఉత్పత్తుల ఎగుమతులపై దృష్టి సారించింది. తైవాన్ ప్రభుత్వం తన అభివద్ధి కార్యక్రమంలో భాగంగా శ్రమ సాంద్రత పరిశ్రమల నుంచి పూర్తి టెక్నాలజీ ఆధారిత (technology intensive) పరిశ్రమల వైపు దృష్టి కేంద్రీకరించింది.